**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.21.06.2018.**

# అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగర పోలీసు అధికారులు మరియు సిబ్బంది యోగాసనాల అభ్యాసం

ది.21.06.2018న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పరస్కరించుకుని పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ గారి ఆదేశాల మేరకు విజయవాడ పోలీస్ కమీషనేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది మరియు అధికారులు ముఖ్యమైన కొన్ని యోగాసనాలను అభ్యసించడం జరిగింది.

బందర్‌రోడ్డులోని స్థానిక సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్ నందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో యోగా గురువు సద్గురు జగ్గీ వాసుదేవ్ గారి ఈషా యోగా పౌండేషన్ వారు పాల్గొని మనిషి దైనందిన జీవితంలో యోగాసనాల వలన కలిగే మానసిక ప్రశాంతత మరియు శారీరక దృఢత్వం మరియు వివిధ యోగాసనాలను ఆచరించడం ద్వారా మార్పులు, ప్రయోజనాల గురించి వివరించి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ముఖ్యమైన యోగాసనాల్లో ప్రాముఖ్యత సంతరించుకున్న కొన్ని ఆసనాల గురించి తెలియజేయడం జరిగింది.

కార్యక్రమంలో విజయవాడ లా & ఆర్డర్-1 డిసిపి శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, ఇంచార్జ్ ట్రాఫిక్ డి.సి.పి శ్రీ టి.రామప్రసాదరావు, ఈషా యోగా పౌండేషన్ అధ్యాపకురాలు పావని, కోఆర్డినేటర్ శ్రీ జి.శ్రీనివాసరావు, వాలంటీర్లు మరియు విజయవాడ పోలీస్ కమీషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---xx---